నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 24 మే 2024 పేజీలు 8

### జగన్ ప్రోద్భలంతోనే
# రాష్ట్రంలో వైకాపా నాయకుల అరాచకాలు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** జగన్ ప్రోద్భలంతోనే రాష్ట్రంలో వైకాపా నాయకుల అరాచకాలు చేశారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.గురువారంనగరంలో జిల్లా టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్‌లో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

# నగరానికి కుక్కల బెడద..!



నగరంలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్న దృశ్యం

- వీధుల్లో తిరిగేందుకు జంకుతున్న ప్రజలు
- వాహనాల వెంట పడుతున్న వైనం
- ప్రమాదాలకు గురవుతున్న వాహనచోదకులు
- మొద్దు నిద్రలో మున్సిపల్ అధికారులు
- కనిపించని కుక్కల సంతాన నియంత్రణ చర్యలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో కుక్కల బెడద అధికమైంది. కుక్కల సంఖ్య హఠాత్తుగా పెరిగిపోయింది. నగరంలో ఇక్కడా అక్కడా అని కాకుండా ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా కనిపిస్తూ జనానికి వణుకు పుట్టిస్తున్నాయి.కుక్కల నియంత్రణ కోసం కెఎంసి కొంత కాలం క్రితం ప్రారంభించిన కుక్కల కుటుంబ నియంత్రణ అటకెక్కింది. కుక్కల బెడదను నివారించాల్సిన కెఎంసి అది తన పని కాదన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఎన్నికల పనిలో పడ్డ మునిసిపల్ అధికారులు అదొక్కటే తమ పని అన్నట్లుగా వ్యవహరిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్న కుక్కల సమస్యను గాలికి వదిలేశారు. నగర వీధులన్నీ కుక్కలతో నిండిపోయాయి. వందల సంఖ్యలో కుక్కలు కనిపిస్తున్నాయి. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా వాహనదారులు, నడిచి వెళ్లే వారిని కుక్కలు వెంటపడుతూ భయపెడుతున్నాయి. వాటి అరుపులుకే జనం బెంబేలెత్తిపోతున్నారు. దీంతో వీధుల్లో తిరిగేందుకు ప్రజలు మిగతా 2లో

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల పర్యటన నంద్యాల పోలీసులకు ఉచ్చు బిగుసుకుంటుంది. ఎస్‌బి కానిస్టేబుల్‌పై వీఆర్ వేటు పడింది. మరో ఉన్నతాధికారికి చార్జి మెమో జారీ అయినట్లు తెలుస్తోంది. ఒక ఉన్నతాధికారి సస్పెన్షన్‌కు రంగం సిద్దమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సినీ నటుడు అల్లు అర్జున్ నంద్యాల పర్యటన అంశాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా పరిగణించిన విషయం పాఠకులకు విధితమే. అల్లుఅర్జున్ పర్యటనలో బాధ్యులపై చర్య లకు ఎన్నికల అధికారులు సిద్దమవుతు న్నారు. కర్నూలు జిల్లా గత డిఐజి సెంథీల్ కుమార్ నంద్యాలలో విచారణ జరిపారు. వివరాల్లోకి వెళితే..

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారం చివరి రోజు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నంద్యాల జిల్లా కేంద్రంలో మిగతా 2లో

- అల్లు అర్జున్ పర్యటన పై గత డిఐజి సెంథిల్‌కుమార్ విచారణ
- ఎస్‌బి కానిస్టేబుల్ పై విఆర్ వేటు
- ఒక ఉన్నతాధికారికి ఛార్జీ మెమో ?
- ఒక ఉన్నతాధికారి సస్పెన్షన్‌కు రంగం సిద్ధం ?

### నంద్యాల పోలీసులకు
# "అల్లు ఉచ్చు"



ప్రజలకు అభివాదం చేస్తున్న అల్లు అర్జున్



## నకిలీ ఎస్ఐ హల్‌చల్



2లో

నకిలీ ఎస్ఐ రామకృష్ణ (వృత్తంలో ఉన్న వ్యక్తి)

### 26 లోపు కౌంటింగ్ ఏర్పాట్లు
## పూర్తి చేయాలి



2లో

మాట్లాడుతున జిల్లా కలెక్టర్ జి.సృజన

## రమణీయం చెన్నకేశవుని రథోత్సవం



2లో

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## చిన్నారి బాలికపై అరాచకానికి పాల్పడిన కీచకుడు..



- రెండు రోజులుగా బాలికను నమ్మించి పైశాచిక ఆనందం పొందిన యాభై ఏళ్ల కిరాతకుడు
- హాలహర్విలో జరిగిన కిరాతక ఘటన..
- కేసు నమోదు చేసి బాలికను వైద్య పరీక్షలకు పంపిన పోలీసులు

3లో

## కోడుమూరు సమీపంలో బస్సు బోల్తా

- ఇద్దరు చిన్నారులు మృతి
- 13 మందికి తీవ్ర గాయాలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, డి.ఎస్.పి విజయశేఖర్
- పోలీసులు సకాలంలో స్పందించడంతో తప్పిన ప్రాణ నష్టం



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ ,డిఎస్పీ

**కోడుమూరు,మేజర్ న్యూస్:** హైదరాబాద్ నుంచి కర్నూల్ మీదుగా ఆదోనికి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కోడుమూరు సమీపంలో గురువారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లక్ష్మి(13), మిగతా 2లో







సూర్య

శుక్రవారం | 24 మే 2024

## జగన్ ప్రోద్బలంతోనే రాష్ట్రంలో వైకాపా నాయకుల అరాచకాలు

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంతిర వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా ఓటమి భయం వెంటాడటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో తమ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను మే 13న జరిగిన ఎన్నికల్లో అరాచకాలు సృష్టించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి వారు ఓటింగ్‌కు దూరంగా ఉండేందుకు కుట్ర చేశారన్నారు. మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తనకు వ్యతిరేకంగా ఓటింగ్ జరుగుతుందని పోలింగ్‌కేంద్రంలో ఏకంగా ఈవీఎంను ధ్వంసం చేయడమే కాక అక్కడున్న టీడీపీ ఏజెంట్‌పై దాడికి దిగారన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవడం, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా పలు జిల్లాలోని వైకాపా నాయకులు దాడి నాయకులపై దాడికి పూనుకోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడిన వైకాపా ఎమ్మెల్యేలను, అభ్యర్థులను భవిష్యత్తులో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించి, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## నంద్యాల పోలీసులకు 'అల్లు ఉచ్చు'

(మొదటి పేజి తరువాయి)

పర్యటించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో ఎన్నికల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. నేషనల్ అవార్డు గ్ర హీతైన అల్లు అర్జున్ నంద్యాల పర్యటన ప్రచారం చివరి రోజుకు కొన్ని గంటల ముందు నంద్యాల పర్యటన ఖరారైనట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. నంద్యాల ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డికి అల్లు అర్జున్ మంచి స్నేహితుడు కావడంతో శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చినట్లు అల్లు అర్జున్ ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. అల్లు అర్జున్ పర్యటన రోజే టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నంద్యాలలో పర్యటించిన విషయం పాఠకులకు విధితమే. అల్లు అర్జున్ నంద్యాలకు రావడంతో ఎమ్మెల్యే ఇంటి వద్ద అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆ సమయంలో నంద్యాల టూటౌన్ పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తుకు వినియోగించడాన్ని ఎన్నికల విచారణ అధికారులు తప్పుపట్టినట్లు తెలుస్తోంది. ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా నంద్యాలకు వచ్చిన అల్లు అర్జున్ పర్యటనకు బందోబస్తును ఎలా కల్పిస్తారని విచారణ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ ంగా తెలుస్తోంది. అల్లు అర్జున్ పర్యటన సమాచారాన్ని పోలీసులు ఉన్నతాధికారులకు తెలియజేయడంలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలపై నంద్యాల టూటౌన్ స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్ స్వామినాయక్‌కు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి చార్జిమెమో జారీ చేసిన అన ంతరం అతనిని వీఆర్‌కు బదిలీ చేశారు. ఒక అధికారికి పోలీసు ఉన్నతాధికారి చార్జిమెమో జారీ చేసినట్లు తెలుస్తోంది. ఒక వైపు చంద్రబాబు పర్యటన ఖరారైన నేపథ్యంలో మరో ప్రముఖ సినీ నటుడు పర్యటన పోలీసుల అనుమతి లేకుండా పర్యటించడం నంద్యాల పోలీసుల మెడకు అల్లు అర్జున్ ఉచ్చు బిగుసుకుంటుంది. ఇప్పటికే అల్లు అర్జున్, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఒకప్పటి కర్నూలు రే ంజ్ డిఐజి సెంథిల్ కుమార్ మూడు రోజుల క్రితం నంద్యాలకు వచ్చి అల్లు అర్జున్ నంద్యాల పర్యటనపై విచారణ జరిపారు. విచారణలో బయట పడిన అంశాలపై ఆయన నివేదికను రాష్ట్ర డిజిపికి అందించనున్నట్లు తెలుస్తోంది. ఒక పోలీసు ఉన్నతాధికారిపై సస్పెన్షన్ వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కోడుమూరు సమీపంలో బస్సు బోల్తా

(మొదటి పేజి తరువాయి)

గోవర్థన్ (7) అనే ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి కోడుమూరు సీఐ మన్సురుద్దీన్, ఎస్సై బాల నరసింహులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోని బిస్మిల్లా ట్రావెల్స్ కు చెందిన ఏ ఆర్ 06 బి 7476 అనే నెంబర్ గల బస్సు హైదరాబాదు నుంచి దాదాపు 34 మందితో ఆదోనికి బయలుదేరింది. అయితే వేగంగా వచ్చిన బస్సు కోడుమూరుకు మరో రెండు కిలోమీటర్ల దూరంలో రోడ్డుపై అడ్డంగా బోల్తా పడింది. ఆ సమయంలో ప్రయాణాకులంతా నిద్రమత్తులో ఉన్నారు. బస్సు భారీగా కుదుపు కావడంతో లక్ష్మి గోవర్ధిని అనే చిన్నారులు బస్సు కిటికీలలో నుంచి కిందపడి బస్సు కింద నలిగిపో యారు. దీంతో ఆ ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే చనిపోయారు. ఈ ఇద్దరు చిన్నారులది మైదుకూరు పట్టణం వీరు హైదరాబాదు నుంచి ఆదోనికి వాళ్ల నాన్నమ్మ దగ్గరకు వస్తుం డగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అలాగే ఆదోనికి చెందిన భారతి, గౌస్ మొద్దీ న్, మౌనిక, పుష్పావతి, పిన్ని శెట్టి లక్ష్మి, సాయి గణేష్, కే అశోక్ కుమార్, లక్ష్మి, కృష్ణవేణి, అమడగుంట్ల అశోక్ కుమార్, వెంకట్ రెడ్డిలు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. వీరిని వెంటనే 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా బస్సులు నడపడం వల్లనే ప్రమాదం సంబవించిందన్నారు.

## నకిలీ ఎస్ఐ హల్‌చల్

**– యువకుడిపై దాడి**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలో గురువారం నకిలీ ఎస్ఐ రామకృష్ణ హల్‌చల్ చేశాడు. నంద్యాల టూ టౌన్ ఎదురుగా జిరాక్స్ షాప్ నిర్వహిస్తున్న ఓ యువకుడిపై పిడిగుద్దులతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళితే ఎన్‌జీఓ కాలనీకి చెందిన బోయ రామకృష్ణ అనే యువకుడు నంద్యాల ఆర్టీసీ డిపోలో సెక్యూరిటి సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా 2019లో అతడిని ప్రభుత్వం ఉద్యోగం నుండి తొలగించింది. అప్పటి నుండి రామకృష్ణ రియల్ ఎస్టేట్, చిన్నా చితక పనులు చేసేవాడు. గురువారం జిరాక్స్ నిమిత్తం టూ టౌన్ ఎదురుగా ఉన్న కాంప్లెక్స్‌లో ఉదయ్ అనే యువకుడు వద్దకు వచ్చి కొన్ని ప్రతులను ప్రింట్ తీయించుకున్నాడు. డబ్బులు ఇచ్చే విషయంలో నన్నే డబ్బులు అడుగుతావా అంటూ తన బావమరిదితో కలిసి హల్‌చల్ చేశాడు. జిరాక్స్ షాపు నిర్వాహకుడితో వాగ్వివాదం చేస్తూ అతనిపై దాడి చేశాడు. అక్కడే ఉన్న స్థానికులు విడిపించారు. జిరాక్స్ షాపు నిర్వాహకుడు ఉదయ్ టూ టౌన్ పోలీసులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. రామకృష్ణతో పాటు అతని బావమరిది హరేంద్రను పోలీసులు విచారిస్తున్నారు.

# నగరానికి కుక్కల బెడద..!

(మొదటి పేజి తరువాయి)



నగరంలో దర్శనమిస్తున్న కుక్కలు

జంకుతున్నారు. వాహనాల వెంట కుక్కలు పడుతుండడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రస్తుతానికి కుక్క కాటు లేకపోయినా ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సమస్య వస్తుందేమోనన్న భయం జనాన్ని పట్టిపీడిస్తోంది.

**పట్టిపీడిస్తున్న కుక్కల బెడద:** నగరంలోని వెంకటరమణకాలనీ, వీకర్‌సెక్షన్ కాలనీ, ఎస్వీ కాంప్లెక్స్, శ్రీరామనగర్, కల్లూరు, పాతనగరంతోపాటు పలు కాలనీల్లో రాత్రిళ్ల సమయంలో గుంపులు గుంపులుగా తిరుగుతూ అరుస్తూ ప్రజలను అసౌకర్యానికి గురిచేస్తున్నాయి. కుక్కలు వాహనాల వెంట పడుతుండటంతో వాటిని తప్పించుకునే క్రమంలో చోదకులు కింద పడి ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి.

**రోజుకు పదుల సంఖ్యలో హాస్పిటల్‌లో చికిత్సలు:** నగరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో కుక్క కాటు కేసులు పదుల సంఖ్యలో నమోదవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలే కుక్క కాటుకు గురవుతున్నట్లు సమాచారం. కుక్కలు గుంపులు గుంపులుగా దాడి చేస్తుండటంతో వాటి తప్పించుకోలేక పోతున్నారు.

**మొద్దు నిద్రలో మున్సిపల్ అధికారులు:** నగరంలో కుక్కల బెడద నుంచి తప్పించాల్సిన మున్సిపల్ హెల్త్ అధికారులు మొద్దునిద్రలో జోగుతున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గత కొన్నేళ్లుగా కుక్కల నియంత్రణ సర్జరీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. కుక్కలను నియంత్రించాలని నగర ప్రజలు ఎన్నిసార్లు విన్నవించుకుంటున్నా తమకు ఏ మాత్రం సంబంధం లేదన్న తీరులో చోద్యం చూస్తున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రమణీయం చెన్నకేశవుని రథోత్సవం

**– రథంపై ఊరేగిన చెన్నకేశవుని ఉత్సవ విగ్రహం**
**– రథాన్ని లాగేందుకు పోటెత్తిన భక్తులు**
**– గోవింద నామస్మరణతో మారుమ్రోగిన మిడ్తూరు**



**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూర్ చెన్నకేశవుని రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. రథంపై శ్రీదేవి, భూదేవి సమేతంగా చెన్నకేశవుడు ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. గోవింద నామస్మరణతో గురువారం స్వామి వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో ఊరేగించారు. అనంతరం రథంపైకి స్వామి వారిని ఉంచి గోవింద నామస్మరణతో వేలాది మంది భక్తుల మధ్య ఊరేగించారు. ఆలయ ఈవో ఏడి. వెంకటరమణ రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా తహశిల్దార్ తులశమ్మ, దంపతులు రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా రథోత్సవానికి రుద్రహోమం, బలిహరణ పూజ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు వెంకటరామయ్యశర్మ చెన్నకేశవ స్వామి వారికి కొబ్బరికాయలు సమర్పించి గోలుసు తాల్లను పట్టుకొని భక్తులు గోవింద నామస్మరణతో భక్తులు పోటీపడి ముందుకు లాగారు. రథాన్ని ఆలయ ప్రాంగణం నుండి పోలీస్‌స్టేషన్ వరకు లాగి తిరిగి యథాస్థానానికి తీసుకెళ్ళారు. ఈ చెన్నకేశవ రథోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ప్రక్క గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దేవాలయ అధికారి వెంకటరమణ, నందికోట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్ నందికోట్కూరు టౌన్ సీఐ ప్రకాష్‌కుమార్, మిడ్తూరు ఎస్ఐ జగన్‌మోహన్, జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మి నారాయణ, ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్, ఏఎస్ఐలు హరి ఫోలీస్ సిబ్బంది ధనుంజయలతో పాటు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, యరబం ప్రమోద్‌రెడ్డి, కాతా రామచంద్రారెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, బన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ నాయకులు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు యరబం ప్రభాకర్‌రెడ్డి, యరబం సుదర్శన్‌రెడ్డి తదితర నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# 26లోపు కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** రాయలసీమ యూనివర్సిటీలో జూన్ 4వతేదీన నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఈ నెల 2 6వతేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు, కౌంటింగ్ నోడల్ ఆఫీసర్లు, స్పెషలాఫీసర్లు కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ హాల్‌లలో ఒక్కొక్క హాల్‌లో 14టేబుల్స్‌తోపాటు ఆర్‌ఓ టేబుల్, అబ్జర్వ ర్ టేబుల్, టేబులేషన్ టేబుల్స్, చైర్స్, కార్పెట్స్, ఫ్లెక్సీలు, టేబుళ్లపై, సైనేజ్ బోర్డులు, అభ్యర్థులకు సీటింగ్ అరెంజ్‌మెంట్, వివి ప్యాట్ కౌంటింగ్ బూత్, ఇంటర్నెట్ కనెక్షన్ ఈ నెల 26వతేదీలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్ లోపల పనిచేసే సిబ్బంది నియామకాన్ని కూడా పూర్తి చేసుకో వాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో నాలుగు వైపులా కూలర్‌లను కాకుండా నాలుగు స్టాండింగ్ ఏసీలను ఏర్పాటు చేసుకోవాలని ఆదే శించారు. కౌంటింగ్ హాల్‌లోకి ఆర్‌వో, అబ్జర్వర్, ఒక ఏఆర్‌వో, కౌంటిం గ్ స్పెషలాఫీసర్లకు మాత్రమే మొబైల్‌ఫోన్స్‌లను అనుమతించడం జరుగుతుందన్నారు. మిగిలిన వారికి పార్కింగ్ ఏరియా దగ్గరలో మొబైల్ డిపాజిట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఇందుకోసం తగినంత సిబ్బందిని నియమించాలని డీఆర్‌వోను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా ఏజెంట్ ఐడెంటిఫికేసన్ సెంట్లరను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కంప్యూటర్స్, ప్రింటర్స్, ఈటీపీబీఎస్ స్కానర్లను ఏర్పాటు చేసుకోవాల న్నారు. డ్రమ్స్, ట్రేస్, పిజియన్ హోల్స్ వంటి స్టేషనరీ ఐటమ్స్ అన్నిం టిని 26వతేదీలోపు ఆర్‌వోలకు అందజేయాలన్నారు. 16కౌంటింగ్ హాళ్లు, అబ్జర్వర్‌రూమ్‌లలో ఇంటర్నెట్ కనెక్షన్, సీసీ కెమెరాల ఏర్పాటు 26వతేదీలోపు పూర్తి కావాలన్నారు. 24న జీఆర్‌సి కన్వెక్షన్ హాల్‌లో కం కౌంటింగ్ సిబ్బందికి మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించను న్నామని తెలిపారు. ఇందులో 1100మంది దాకా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొనున్నారని తెలి పారు. లూజ్ బాటిల్స్‌లో కిరోసిన్, పెట్రోలు, డీజిల్ వంటివి అమ్మకాలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారులు నారపురెడ్డి మౌర్య, భార్గవతేజ, శివ్‌నారాయ ణ్‌శర్మ పాల్గొన్నారు.

# యాగంటి భూముల బహిరంగ వేలం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**

యాగంటి శ్రీ ఉమామమేశ్వరస్వామి భూముల (మాణ్యం భూముల కౌలు కొరకు) బహిరంగ వేలాన్ని 28వ తేదీ సోమవారంనాడు సాధుకొట్టం గ్రామంలోని శ్రీరాముల దేవస్థానం నందు వేలం నిర్వహిస్తున్నట్లు యాగంటి ఆలయ ఛైర్మెన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డిలు తెలిపారు. మరిన్ని వివరాలకు ఉమామహేశ్వరులస్వామి దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించవచ్చునని అన్నారు.

# చేతివ్రాత మెరుగులతో విద్యార్థులకు భవిష్యత్తు



**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** చేతివ్రాతను మెరుగుదల చేసుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నతస్థాయి చేరుకోవడానికి ఉపయోగపడుతుందని ఏ.కోడూరు అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యుడు మన్నె కుమార్ తెలిపారు. స్థానిక ఏ.కోడూరు గ్రామంలో ప్రముఖ క్యాలీగ్రఫీ నిపుణురాలు గ్రేస్ చేత వ్రాత మెరుగుదల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏ.కోడూరు గ్రామంలోని 81 మంది విద్యార్థులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమానికి విద్యార్థులకు కావలసిన సామాగ్రిని అంబేద్కర్ కమిటీ ఉచితంగా అందజేశారు. చేతివ్రాత మెరుగుదల ద్వారా విద్యార్థులు పరీక్షలలో అధిక మార్కులు సాధించి తమ భవితకు బంగారు బాటలు వేసుకోవాలని కమిటీ సభ్యులూ తెలిపారు.

# చిన్నారి బాలికపై ఆరాచకానికి పాల్పడిన కీచకుడు..

**రెండు రోజులుగా బాలికను నమ్మించి పైశాచిక ఆనందం పొందిన యాభై ఏళ్ల కిరాతకుడు**

**హాలహర్విలో జరిగిన కిరాతక ఘటన..**

**కేసు నమోదు చేసి బాలికను వైద్య పరీక్షలకు పంపిన పోలీసులు**

**హాలహర్వి,ఆలూరు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హాలహర్విలో బిసి వర్గానికి చెందిన తొమ్మిది ఏళ్ల చిన్నారి బాలికపై యాభై ఏళ్ల అనకొండ నమ్మించి గత రెండు రోజులుగా చిన్నారికి చాక్లెట్,బిస్కెట్‌లు ఇచ్చి ఎవ్వరూ లేని సమయంలో చిన్నారిపై పైశాచిక ఆనందం పొందాడు.ఇది గమనించిన యువకులు ప్రతి రోజు ఎందుకు చిన్నారికి అంగట్లో వస్తువులు కొని ఇస్తున్నారని అనుమానంతో చూడగా చిన్నారిని ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో కామవాంఛతో పైశాచిక ఆనందం పొందుతూ బాలికను ఇబ్బందులు కు గురి చేయడాన్ని చూసిన కొందరు విషయాన్ని తల్లిదండ్రులు కు చేరవేశారు. బాలిక తల్లిదండ్రులు చిన్నారితో కలిసి కీచకుడి ఇంటికి వెళ్లి దేహశుద్ధి చేయాలని వెళ్లగా అప్పటికే అపదను పసిగట్టిన కిరాతకుడు పరారయ్యాడు.చిన్నారికి జరిగిన అఘాయిత్యాన్ని హాలహర్వి పోలీస్ స్టేషన్ చేరుకొని విషయాన్ని పోలీసులకు తెలిపారు. పోలీసులు చిన్నారి బాలికపై ఆరాచకత్వానికి పాల్పడిన కిరాతకుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. యాభై ఏళ్ల కిరాతకుడు అభం,శుభం తెలియని బాలికను నమ్మించి అరచకత్వానికి పాల్పడడంతో గ్రామస్థులు ఆవేశానికి గురైయ్యారు.కిరాతకుడిని కాల్చివేయాలని పోలీసులను కోరారు.కిరాతకుడికి భార్య,కొడుకులు, కూతుర్లు ఉన్నారని అలాంటి వ్యక్తి ఇలా ప్రవర్తించడంతో గ్రామస్థులు,మహిళలు చీదరించుకుంటూ ఆవేశాన్ని వెళ్లగక్కారు.

# దేవత విగ్రహాలు ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పట్టణ శివార్లలోనే కాచింతల క్షేత్రం ఆలయ ఆవరణంలో విగ్రహాలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. గురువారం ఆలయ అర్చకులు శివ శంకర్ శర్మ తెల్లవారు జామున యధావిధిగా పూజలు చేసేందుకు ఆలయానికి రావడం జరిగింది. రాగి చెట్టు అరుదు పై ఉన్న సుబ్రహ్మణ్యస్వామి, నాగుల విగ్రహాలు ధ్వంసం చేసి ఉండటాన్ని గమనించిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్ బాబు బృందం వెంటనే కాచింతల క్షేత్రానికి వెళ్లి పరిశీలించారు. ధ్వంసం చేసిన దుండగులపై ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివ శంకర్ శర్మ మాట్లాడుతూ విగ్రహాలను ధ్వంసం చేయడం పై ఆందోళన వ్యక్తం చేశారు. కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు.



# అంగరంగ వైభవంగా అంజనేయస్వామి రథోత్సవం



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న కడుబూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీ అంజినేయ స్వామి రథోత్సోవం గురువారం గ్రామపెద్దలు ఆధ్వర్యంలో సాయంత్రం అశేష భక్త జనవాహినుల నడమ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా ఉదయం స్వాములు వారికి ఆకుపూజ కుంకమార్చన. బిల్వార్చన. జలాభిషేకం.వంటి ప్రత్యేక పూజలు చేశారు. తిరిగి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో శ్రీశ్రీ అంజినేయ స్వామిని భక్తులు స్థానిక దేవాలయం నుండి స్వామివారి వెండి విగ్రహాన్ని మేళతాళల తోను గ్రామంలో ఊరేగింపుగా రథోత్సవం దగ్గర కుతీసుకొనివెళ్లి అక్కడ స్వామివారిని అలంకరించిన రథంపై వుంచుతారు ఆతర్వాత భక్తులు తెచ్చిన నైవేద్యం స్వామి వారికి అర్పించి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆతర్వాత రథాన్ని అశేష భక్త జనవాహినుల మధ్య గ్రామం పురవీధుల గుండా మేళతాళలతోను. డప్పులు డ్రమ్స్ లతోను స్థానిక అంజినేయ దేవాలయం నుంచి బసవణ కట్టవద్దకు లాగి మళ్లీ యథాస్థానంలో ఉంచతారు. ఈ రథాన్ని తిలకించేందుకు గ్రామం చుట్టుపక్కల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కలను తీర్చుకుంటున్నారు. రాత్రి భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అయితే ఈ రథోత్సవం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొస్గిసిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ రథోత్సవం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాలుఅనుసూయమ్మ. జడ్పీటీసీ సభ్యురాలు జాము రాజేశ్వరి. జామ్ మూకయ్య నారాయణ రెడ్డి. మాధవరెడ్డి. లక్మన్న. జామ్ అంజినయ్య. టిడిపి నాయకులు. ఎంజి నరసన్న. బ్రోకర్ లక్మన్న దశరథరాముడు. కోడి గుడ్ల లక్మన్న. గ్రామపెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలవాలంటూ పూజలు

**కోసిగి మేజర్ న్యూస్:** నాల్గవసారి ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని కోల్‌మాన్‌పేట వైకాపా నాయకులు గుడిసె గోపాల్, కృష్ణ, రమేష్, మద్రిస్వామి, ఉసేని ప్రత్యేపూజలు నిర్వహించారు. జరిగిన ఎన్నికల్లో నాల్గవసారి కూడా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని శ్రీశైలంలో మల్లికార్జునస్వామికి, భ్రమరాంభదేవికి టెంకాయలుకొట్టి మొక్కుకున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో మూడుసార్లు బాలనాగరెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. ఆలాగే దేవుడి ఆశీస్సులు, ప్రజల అభిమానంతో మరొక్కసారి 40వేలకు పైగా మెజార్టీతో గెలవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఉసేని, అంజినయ్య, రాజు, కృష్ణ పాల్గొన్నారు.




# పైపు లైన్ విషయంలో ఘర్షణ..!

**6 మందికి గాయలు**





**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామంలో పొలంలో సాగునీరు పైపులైన్ విషయంలో ఒకటే కుటుంబానికి చెందిన దాయదులు మధ్య ఘర్షణ జరిగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. చాకలి శేఖర్ కుటుంబ సభ్యులు కలిసి సాగు చేస్తున్న వారి పొలంలోకి రామకృష్ణ కుటుంబ సభ్యులు వచ్చి ఇరువురు ఘర్షణకు దిగారని తెలిపారు. ఇద్దరి మధ్యలో మాట మాట పెరుగడంతో ఒకరిపై ఒకరి రాళ్లు, కట్టెలతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో 6 మందికి దాకా గాయాలు కాగా చికిత్స కొరకు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘర్షణలో చాకలి శేఖర్, మదిలేటి, వసుంధర, రామగోవిందు,వెంకటేష్, కార్తీక్, పార్వతులకు గాయాలయ్యాయి. శేఖర్ పరిస్థితి విషయమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొరకు కర్నూలు కు తరలించారు.ఘటనపై ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భూమా కుటుంబ డ్రైవర్ ఆక్సిడెంట్‌లో దుర్మరణం

**నివాళులర్పించిన భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, భార్గవరాలు**



నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణానికిచెందినశశి (భూమా కుటుంబ డ్రైవర్ ) అర్ధరాత్రి సమయంలో తెల్లవారితే గురువారం అనగా మోటార్ సైకిల్ పై నుంచి పడి దుర్మరణం చెందాడు. విషయం తెలిసిన వెంటనే తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్‌లు శశి మృతదేహాన్ని నివాళులర్పించారు. శశి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# మద్యం మత్తులో తమ్ముడ్ని చంపిన అన్న



**కోడుమూరు:మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా కోడుమూరు మండలం అనుగొండగ్రామంలోవిషాదం చోటుచేసుకుంది. బోయ భాస్కర్, బోయ వెంకట్రాముడు అనే ఇద్దరు అన్నదమ్ములు బుధవారం రాత్రి గొడవపడ్డారు. ఈ సంఘటనలో అన్న భాస్కర్ తమ్ముడు వెంకట్రాముడుపై బండి గుంజతో విచక్షణ రహితంగా దాడి చేశాడు.దీంతో తమ్ముడు వెంకట్రాముడు (35) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్యశోభతో పాటు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరి మధ్య ఘర్షణకు ఆస్తితగదలే కారణంగా తెలుస్తుంది. అన్న భాస్కర్ పరారీలో ఉన్నాడు. దీనిపై కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కోడుమూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# ఎన్నికల సందర్భంగా జరిగిన అల్లర్లలో నిందితులు అరెస్టు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** కొలిమిగుండ్ల మండలంలోని పెట్నికోట గ్రామంలో ఎన్నికల రోజున జరిగిన ఘర్షణలో ఒక వర్గానికి చెందిన 21మందిని ఆళ్లగడ్డ డి.ఎస్.పి షర్ఫుద్దీన్ అరెస్ట్ చేసి కోవెలకుంట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ వారు 14 రోజులు రిమాండ్ విధించారు. ముద్దాయిలను ఆళ్లగడ్డ సబ్ జైలుకు తరలించడం జరిగిందని కొలిమిగుండ్ల సి.ఐ గోపీనాథ్ రెడ్డి తెలిపారు.

# బాటిల్స్‌లో నో పెట్రోల్

**– పెట్రోల్ బంకు నిర్వాహకులకు తహసిల్దార్ నోటీసులు**

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెట్రోల్ బంకులలో పెట్రోల్ బాటిల్‌లో విక్రయించకూడదని బండిఆత్మకూరు తహశిల్దార్ ఆర్.సుమతి తెలిపారు. గురువారం రెవెన్యూ సిబ్బందితో పేట్రోల్ బంకు నిర్వాహకులకు నోటీసులను జారీచేసి పెట్రోల్ బంకులలో అతికించారు. వాహనదారులు, వినియోగదారులకు బాటిల్స్, క్యాన్లు, టిన్నులలో పెట్రోల్ పోయవద్దని వాహనాలలో మాత్రమే పెట్రోల్ పోయాలాని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి పేట్రోల్‌ను బాటిల్స్‌లో విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి పేట్రోల్ బంకు లైసెన్సు రద్దుకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. గురువారం బండిఆత్మకూరు వీఆర్వో, సంతజూటూరు వీఆర్వో లు పెట్రోల్ బంకులలో నోటీసులను అతికించారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది

**11. 25 గంటలైన విధులకు హాజరు కాని ఉద్యోగులు**

**అధికారుల కోసం చెట్లు, హెూటళ్లు వద్ద పడిగాపులు..**

**వెనుతిరుగుతున్న ప్రజలు..**




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ గజిటెడ్ అధికారుల నుంచి చిరు ఉద్యోగులు వరకు ఏ ఒక్కరు కూడా సమయ పాలన పాటించడం లేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అలాగే ఎంపిడిఓ,తాహశీల్దారు, వ్యవసాయ. వెలుగు, వైద్య కేంద్రం తదితర కార్యాలయాలో పని చేసే సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని. అంతే కాకుండా తమ ఇష్టానుసారంగా విధులకు హాజరు కావడం వెళ్లి పోవడం జరుగుతుందని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు. మరి కొంత మంది ఉద్యోగులు దూర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి రావడం వల్ల ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు చెప్పారు. మరి కొందరు 11 గంటలైన తమ విధులకు హాజరు కాకపోవడంతో వారి రాక కోసం కన్నుల్లో ఒత్తి పెట్టుకుని చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అధికారులను సమయ పాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రిటైల్ సీడ్స్ దుకాణదారులతో సమావేశం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల మండలంలోని రిటైల్ సీడ్స్ దుకాణ యజమానులతో సమావేశాన్ని నిర్వహించినట్లు నంద్యాల మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. గురువారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండలంలోని రిటైల్ సీడ్స్ దుకాణ యజమానులతో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ హాజరై దుకాణదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలని అదే విధంగా సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడంతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువ ధరకు విక్రయించరాదని రైతులకు విడి విడి విత్తనాలు అమ్మరాదని ప్యాకింగ్ గల విత్తనాలను మాత్రమే అమ్మాలన్నారు. విత్తనం కొన్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని, దుకాణంలోని స్టాక్ బోర్డును ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని పై నిబంధనలు పాటించని వారికి విత్తన చట్టం 1966 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి రాజశేఖర్

# స్కిజోఫ్రైనియాకు ఆధునిక చికిత్స

- **వ్యాధిని త్వరగా గుర్తిస్తే.. అత్యాధునిక వైద్యంతో మానసిక రుగ్మతను నయం చేయవచ్చు**
- **మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చైతన్యకుమార్ నేరెళ్ల**
- **నేడు ప్రపంచ స్కిజోఫ్రెనియా (తీవ్రమైన మానసిక వ్యాధి) దినం**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:**

**ప్రస్తుతం ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రపంచవ్యాప్తంగా రోజు రోజుకి మానసిక సమస్యలు పెరిగిపోతూనే ఉన్నాయి.. వయస్సుతో సంబంధం లేకుండా ప్రధానంగా డిప్రెషన్, భయం, అపరిశుభ్రంగా ఉండటం, చనిపోవాలని అనుకోవడం, బాధ్యతలేకుండా గమ్యం లేకుండా తిరగడం, విపరీతమైన కోపంలాంటి తీవ్రమైన మానసిక వ్యాధులకు గురవుతుంటారు. దీనిని మానసిక రుగ్మత, మానసిక వైకల్యం అని అంటారు. అయితే సాధారణంగా వాడుక భాషలో కొంతమంది మెంటల్ అని, పిచ్చి అని కూడా అంటుంటారు. అలాంటి తీవ్రమైన మానసిక వ్యాధుల్లో స్కిజోఫ్రెని యా అనే మానసిక జబ్బు ఒకటి. ఇలాంటి లక్షణాలు రోగికి కనబడితే వెంటనే సైక్రియాటిస్టులను సంప్రదించాలి. స్కిజోఫ్రెనియా అనేది ఒక తీవ్రమైన మానసిక వ్యాధి. దీనిని అశ్రద్ధ చేస్తే ఆ మనిషికి ఎంతో ప్రమాదకరం. ప్రస్తుతం ఈ జబ్బుకు అత్యాధునిక చికిత్సతో పాటు మంచి మందులు కూడా అందుబాటులోకి వచ్చాయి..**

**డాక్టర్ చైతన్యకుమార్ నేరెళ్ల, మానసిక వైద్య నిపుణుడు (మానసిక ఆరోగ్య కేంద్రం కర్నూలు జిల్లా).**

నేడు (మే 24) 'ప్రపంచ స్కిజోఫ్రెనియా దినం' సందర్భంగా.. ప్రజలకు ఈ వ్యాధి పట్ల అవగాహన కోసం డాక్టర్ చైతన్యకుమార్ మాటల్లోనే..

**స్కిజోఫ్రెనియా లక్షణాలు :** తమలో తాము మాట్లాడుకోవడం, ఏదేదో ఊహించుకోవడం, ఏ విషయంపైన ఆసక్తి చూపకపోవడం, ఒంటరిగా ఉండిపోవడం, విపరీతమైన కోపం,తనలో తాను మాట్లాడుకుంటూ ఉండటం, ఎవరో తనను చంపుతారేమోనని భయం, అనుమానం, ఆత్మహత్య చేసుకోవాలని అనుకోవడం తనలో తాను నవ్వుకోవడం, నిద్ర లేకపోవడం ఇవన్నీ కూడా స్కిజోఫ్రెనియా లక్షణాలు.


మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చైతన్యకుమార్ నేరెళ్ల

**కారణాలు :** స్కిజోఫ్రెనియా అనే వ్యాధి రావడానికి నిర్దిష్టమైన కారణమేమిటో తెలియదు కానీ జెనిటిక్, పరిస్థితుల ప్రభావం, మెదడులో లోపాలు లాంటి వాటివల్ల కూడా ఈ పరిస్థితి రావొచ్చు. వీటితోపాటు మానసిక ఒత్తిడికి గురి చేసే తీవ్రమైన ఆర్థిక నష్టాలు, వ్యసనాలు, అప్పులు కుటుంబీకుల విషాద సంఘటనలు వంటివి కూడా ఈ వ్యాధి వచ్చేందుకు కారణమవుతాయి.

**చికిత్స.. :** మందుల ద్వారా స్కిజోఫ్రెనియా వ్యాధికి ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. తీవ్రమైనమానసికవ్యాధి ఉన్న రోగులకు ఎలక్ట్రో కన్వల్సివ్ థెరపీ (ఈసీటీ)– చికిత్సా విధానం ఎంతగానో దోహదపడుతుంది. అలాగే రోగికి విద్యుత్ షాక్ చికిత్సా విధానం కూడా జబ్బు నయంకావడానికి ఎంతో ఉపయోగపడు తుంది. అయితే తల్లిదండ్రులు వ్యాధిని త్వరగా గుర్తించి.. అనుభవ మున్న మానసిక వైద్య నిపుణుల పర్యవేక్షణలో తొందరగా చికిత్సను ప్రారంభిస్తే రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంది. చికిత్స పూర్తయ్యే వరకు మందులు తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాలి.

# కాబోయే సీఎం చంద్రబాబు నాయుడు

**యువ నాయకుడు రమేష్ ఆంజనేయ దేవాలయం వద్ద 101 టెంకాయలు సమర్పణ**

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలోని ఎర్ర గూడూరు గ్రామ సమీపంలో ఉన్న ఆంజనేయ దేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయాలని నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో యువ నాయకుడు రమేష్ అధ్యక్షతన ఆలయం వద్ద 101 టెంకాయల సమర్పణ చేసి ప్రత్యేక పూజలు చేశారు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని యువ నాయకుడు రమేష్ అన్నారు .మళ్లీ ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జూపాడుబంగ్లా మాజీ జడ్పిటిసి నాగేశ్వరరావు, చంద్రశేఖర రావు,వెంకటేశ్వర్లు, టేకూరి సాయి, నాగరాజు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నంద్యాలలో ఘనంగా బుద్ధపౌర్ణమి వేడుకలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** అవతారమూర్తిగా ప్రసిద్ధి చెందిన గౌతమబుద్ధుడు తన బోధనలతో విశ్వమానవాళికి తేజస్సునందించాడని డా. గెలివి సహదేవుడు పేర్కొన్నారు. కుందూ సాహితీ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం మున్సిపల్ పార్క్ లో గల బుద్ధవిగ్రహం వద్ద భక్తులు, వివిధసాహితీసంఘ ప్రతినిధులు బుద్ధ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కుందూ సాహితీ సమితి అధ్యక్షులు డా.కురుమేటి కిశోర్ కుమార్ మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి నాడు జన్మించిన గౌతమబుద్ధుడు వైశాఖ పౌర్ణమి నాడే జ్ఞానోదయం పొందడం, వైశాఖ పౌర్ణమి నాడే నిర్యాణం పొందడం విశేషమన్నారు. బుద్ధుడు కనుగొన్న అష్టాంగ మార్గం,ఆయన బోధించిన దివ్యసత్యాలు ప్రపంచచరిత్రలో వెలుగులీనుతూ శాశ్వత స్థానం పొందాయన్నారు. గ్రీన్ సొసైటీ గౌరవాధ్యక్షులు శ్రీనిధి రఘువీర్ మాట్లాడుతూ జీవితం అనుభవాల లోతుల్లోంచి ఎన్నో అంశాల్ని ప్రపంచానికి అందించిన గౌతముని బాటలో నేటి సమాజం నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, దండు వెంకటేశ్వర్లు, మహేశ్వరరెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, వివిధ సాహితీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రత మధ్య అంగన్వాడీ కేంద్రాలు


అంగన్వాడి కేంద్రాల వద్ద అపరిశుభ్రంగా ఉన్న దృశ్యం

**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని స్థానిక కోటగడ్డ వీధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల వద్ద అపరిశుభ్రంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు చూచి చూడునట్లు వ్యవహరిస్తున్నారు. అంగన్వాడి కేంద్రానికి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు వస్తూ ఉంటారు.కేంద్రాల చుట్టూ, నివాసం ఉన్న, గృహాల చెత్తాచెదారాలు, వ్యర్థ పదార్థాలు కేంద్రం చుట్టూ వేస్తున్నారు. వ్యర్థ పదార్థాలు కుళ్లిపోయి దుర్గంధం కూడిన చెడువాసన వస్తుంది. దీంతో అభం శుభం తెలియని చిన్నారులు, బాలింతలు, గర్భవతులు రోగాల బారిన పడరాని పలువురు విమర్శిస్తున్నారు.ఇంత అశుభ్రంగా ఉన్న కార్యకర్తలు కానీ, సహాయ కార్యకర్తలు కానీ పట్టించుకోకపోవడం కోసమెరుపు..

# ఆధునీకరించిన గదులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆధునీకరించిన గురువారం గదులను జిల్లా కలెక్టర్ జి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వ్యం లో ఐదు గదులు, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక గదిని ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, డీఆర్వో మధుసూదన్‌రావు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్‌బాబు, ఎలక్ట్రికల్స్ ఈఈ ఝాన్సీరాణి, డీఈఈ రవిచంద్ర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న దృశ్యం

# గ్రంథాలయంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె గ్రంథాలయం నందు వేసవి శిక్షణ తరగతులలో భాగంగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయశాఖ అధికారి బషీర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులు, శివరాం, విద్యార్థులకు గ్రామర్‌లోని మెలకువలను వివరంగా తెలిపారు. 15మంది విద్యార్థులు శిక్షణా తరగతులకు హాజరవుతున్నారు. ఈ స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు ఉదయం 10గంటల నుండి 11ః30 నిముషాల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


వేసవి శిక్షణా తరగతుల దృశ్యం

# మెడికల్ స్టోర్‌లలో వైద్య పరీక్షలు నిర్వహిస్తే చర్యలు

**- జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి**



మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో, గ్రామాలలో మెడికల్ షాప్‌లలో వైద్య పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తోపాటు షాపును మూసి వేయడం జరుగుతుందని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రమైన చాగలమర్రి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగలమర్రి మండలంలో మెడికల్ షాపులలో మందుల షాప్ నిర్వాహకులు తమ షాపులలోనే రోగులకు చికిత్సలు నిర్వహిస్తున్నారని పిర్యాదులు అందాయన్నారు. డాక్టర్లు రాసిన మందుల చీటీలతోనే తమ షాపులలో ఔషధాలను ఇవ్వాలని కోరారు. మందుల షాపులలో నిర్వహకులు చికిత్సలు నిర్వహిస్తే కఠిన చర్యలతో పాటు సంబంధిత షాప్ ల అనుమతులను రద్దు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స మాత్రమే నిర్వహించాలన్నారు. ఎంబిబిఎస్ చదివిన డాక్టర్ల మాదిరి ట్రీట్మెంట్ చేస్తే వైద్యం వికటించి రోగులకు జరగరానివి జరగవచ్చని హెచ్చరించారు. రోగుల విషమ పరిస్థితిని బట్టి సమీపంలోని ఆస్పత్రులకు తరలించాలని సూచించారు. మెడికల్ షాప్ లలో ట్రీట్మెంట్ విషయమై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఈయన వెంట డిఐఓ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, మండల వైద్యాధికారి ఇమ్రాన్,తదితరులు ఉన్నారు.

# ఎస్ఆర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలన ఉల్లంఘించి వేసవి సెలవుల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్న ఎస్ఆర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఎస్ఆర్ కళాలశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ నగరంలోని ఇంటర్మీడియట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయన్నారు. ఎస్ఆర్ ఇంటర్మీడియట్ కళాశాల డబ్బే ధ్యేయంగా నడుస్తుందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్లు తెరచి ఎస్ఆర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆర్ఐఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, నవనీత్, సూరి, మెహబూబ్‌బాష, శ్రీను, నరేంద్ర, షఫి పాల్గొన్నారు.

# నేటి నుంచి పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు నేటి నుంచి జూన్ నెల 3వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో2 నీలకంఠ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ. మండల కేంద్రమైన గోనెగండ్లలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ఏపీమోడల్ స్కూల్ లో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యహ్నం 12:30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు హజరయ్యే విద్యార్థులు అరగంట ముందు పరీక్ష కేంద్రంకు చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందన్నారు.

**ఇంటర్ సప్లిమెంటరీ కూడా:** ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు కూడా నేటి నుంచి ఈనెల 30వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు గోనెగండ్ల జూనియర్ కళాశాల చీఫ్ సూపరెంటెండెంట్ సురేష్బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన గోనెగండ్లలోని జూనియర్ కళాశాల యందు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యహ్నం 12 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు హజరయ్యే విద్యార్థులు అరగంట ముందు పరీక్ష కేంద్రంకు చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద144సెక్షన్అమలులో ఉంటుందన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టండి..

**బిజెపి జనసేన నాయకులు**

**డోన్, మేజర్ న్యూస్ :** దక్షిణ భారతం లో ఎక్కడ కల్తీ విత్తనాలు దొరికినా వాటి మూలాలు నంద్యాల జిల్లాలో వుంటాయన్న అపవాదులను కట్టడి చేయడానికి మరియు రైతుల ఆత్మహత్యలను తగ్గించడానికైనా నకిలీ విత్తనాలను అరికట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజ్ వ్యవసాయ శాఖ ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డి కి మెమోరాండం సమర్పించారు .ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో ఇప్పటికే తొలకరి చినుకులు పడినందు వలన ముఖ్యంగా 2,43,689 హెక్టరులలో ప్రత్తి సాగుచేస్తున్నారని అంచనా అందువల్ల ఇదే అదునుగా నకిలీ వ్యాపారాలు, దళరులు అధికారులతో కుమ్మకై నాసిరకం విత్తనాలు అమ్ముతున్నారని అందువల్ల తనిఖీ బృందలు ఏర్పాటు చేసి నకిలీ సంస్థల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు ముఖ్యం గా రైతులకు అగ్రి ఇంటిగ్రెటెడ్ ల్యాబ్ ద్వారా విత్తన నాణ్యత ధ్రువీకరణ పరీక్షలు చేసి నాణ్యమైన విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య ,జనసేన కో ఆర్డినేటర్ గడ్డం బ్రహ్మం, బిజెపి జిల్లా నాయకులు కోడి అశోక్, నాగార్జున, పోలా వెంకటేశ్వర్లు,ఔక్ వెంకటేష్, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తికత్వానికి జీవం పోసిన అన్నమయ్య అందరికీ ఆరాధ్యుడు



సంకీర్తన నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** తొలి తెలుగు వాగ్గేయకారుడు, పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల 616వ జయంతి వేడుకలను గురువారం కర్నూలు శివారులోని శ్రీ గోదాగోకులంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజుగుప్త మాట్లాడుతూ అన్నమయ్య కారణ జన్ముడని, 32వేల సంకీర్తనలతో భగవంతుని గుణగణాలను కీర్తించి శాశ్వతమైన బ్రహ్మపదాన్ని చేరుటకు ఈ నాటి సమాజానికి గొప్ప మార్గదర్శి అయ్యారన్నారు. సమాజంలో భగవంతుడు ఉన్నాడని నిరూపించిన పరమతాత్వికుడని, ఆయన కీర్తలున అజరామరమని కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్టు కర్నూలు జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో అత్యంత మనోహరంగా, శ్రవనపేయంగా అన్నమాచార్య సంకీర్తనల గానం, అన్నమాచార్యుల జీవిత హరికథా గానం, బృందగానం చేశారు. శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్యాలయం విద్యార్థులచే మల్లీశ్వరి, దేవిశ్రీ ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనలకు నృత్యనీరాజనం పేరుతో నాట్యవిన్యాసాలను ప్రదర్శించారు. ముందుగా అన్నమయ్యకు అర్చన, పూజ, తిరుమాడ వీధుల్లో నఖసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదా పరివారం సభ్యులు పాలాది సుబ్రమణ్యం, పెరుమళ్ళ బాలసుధాకర్, పాలాది వెంకటసుబ్రమణ్యం, ఇటిక్యాల పుల్లయయ, చిత్రాల వీరయ్య, భీమిశెట్టి ప్రకాష్, తలుపుల శ్రీనాథ్, వేముల రవిప్రకాష్, అర్చకులు కిరణ్‌భట్టర్, శేషాచార్యులు, లక్ష్మినారాయణాచార్యులు, మహేషాచార్యులు, కస్తూరి శేషయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికల కౌంటింగ్ అన్ని విధాలా సన్నద్ధం

**- జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన**



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం ఎన్నికల కమీషన్ నియయ నిబంధల మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్‌మీనాకు వివరించారు. గురువారం రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి సాధారణ ఎన్నికలు0-2024లో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన అంశాలను పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ హాల్ వ ద్ద 72సీపీఎఫ్, 70ఎస్‌ఎపి, 391 సివిల్ పోలీసు సిబ్బందితో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. నాలుగు అంతస్తులలో వేర్వేరుగా కౌంటింగ్ హాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు, హైస్పీడ్ ఇంటర్నెట్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో కౌంటింగ్ నిర్వహణకు 14కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పించాలి

**- శ్రీసరస్వతీ విద్యాపీఠం అధ్యాపకులకు శిక్షణ**




మాట్లాడుతున్న మహానంది ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి



శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, సంస్కృతి సంప్రదాయాలను నేర్పించేది శ్రీసరస్వతి విద్యాపీఠం పాఠశాల అని మహానంది ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శ్రీరామకృష్ణ పీజీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ విద్యాభారతి ఆధ్వర్యంలో ఆచార్య ప్రశిక్షణ-2024 కార్యక్రమంలో భాగంఅ రాష్ట్ర వ్యాప్తంగా 174 సరస్వతీ విద్యాపీఠం నుంచి 32మంది ఆచార్య మాతాజీలకు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని మహానంది ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ రామకృష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని విద్యార్థులకు బోధిస్తున్నది శ్రీసరస్వతి విద్యాపీఠం అన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు బంధువులకు పలకరించే స్థితిలో లేరని పాఠశాల ద్వారా విద్యార్థుల్లో హిందూ ధర్మాన్ని భారతీయ సంస్కృతిని వ్యాపించేందుకు విద్యాభారతి ఎనలేని కృషి చేస్తున్న కొనియాడారు. మహానందిలో చెంచులు వారి పిల్లల కోసం విద్యాభారతి ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో విద్యాభారతి శ్రీ సరస్వతీ శిశు మందిరాల ద్వారా దేశవ్యాప్తంగా చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో విద్యాభారతి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి గురువారం నుంచి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 23వ తేదీన నోటిఫికేషన్‌ను సాంకేతిక విద్యాశాఖ విడుదల చేశారని, దీని ప్రకారం ప్రవేశాలకు సంబంధించి ఫీజును ఆన్‌లైన్‌లో 24వ తేదీ నుంచి చెల్లించవచ్చన్నారు. ఓసీ, బీసీ అభ్యర్థులకు రూ.700లు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ.250లు ఉంటుందన్నారు. వారి ర్యాంకుల ప్రకారం ఈనెల 27వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. మే 31వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్ల నమోదు, జూన్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుందని తెలిపారు. జూన్ 7వ తేదీన సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారని, జూన్ 10వ తేదీ నుంచి పాలిటెక్నిక్ కళాశాలలో క్లాసులు మొదలవుతాయని తెలిపారు. ధృవపత్రాల పరిశీలన 27వ తేదీ నుంచి అభ్యర్థి దగ్గరలోని సహాయ కేంద్రానికి ఆయా రోజులలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హాజరు కావచ్చన్నారు. మే 27వ తేదీన 1వ ర్యాంకు నుంచి 12వేల ర్యాంకు వరకు, 28వ తేదీన 12001 నుంచి 27వేల ర్యాంకు వరకు, 29వ తేదీన 27001 నుంచి 43వేల వరకు, 30వ తేదీ 43001 నుంచి 59వేల వరకు, 31వ తేదీన 59001 నుంచి 75వేల వరకు, జూన్ 1వ తేదీన 75001 నుంచి 92వేల వరకు, 2వ తేదీ 92001 నుంచి 1,08,000వరకు 3వ తేదీ 1,08,001 నుంచి చివరి ర్యాంకు వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9912377723, 9603970847లో సంప్రదించాలని తెలిపారు.

సూర్య

శుక్రవారం | 24 మే 2024

# నయనపర్వంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం



పల్లకిలో ఉత్సవమూర్తులను తీసుకెళ్తున్న దృశ్యం



రథోత్సవానికి ఉత్సవానికి హాజరైన జనం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు లో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత చెన్నకేశవ స్వామి రథోత్సవం గురువారం నయనపర్వముగా జరిగింది. ఈనెల 21వ తేదీ నుండి గ్రామంలో చెన్నకేశవ స్వామి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవంలో భాగంగా గురువారం ఆలయఈఓ మద్దిలేటి చైర్మన్ వాసుదేవా రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు రథోత్సవం ముందు కుంభం పోసి కుసుమండబలి సమర్పించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలతో అలంకరించి పల్లకిలో రథసాల వద్దకు తీసుకొని వచ్చి రథంపై ఆసీనులను చేశారు. రథంపై విహారిస్తున్న స్వామి అమ్మవార్లను భక్తులు కనురాగ వీక్షించి భక్తి పరవశంలో మునిగిపోయారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రాజారెడ్డి పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.ఆలయ సిబ్బంది కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు పేదలకు పంచి.. స్థలాలకు పట్టాలి ఇవ్వాలి.. సిపిఐ

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలోని భానుముక్కల బానకచర్ల గ్రామాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ లు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి కుటుంబానికి మూడు సెంట్లు చొప్పున పంపిణీ చేయాలని రాబోయే రోజుల్లో ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు పాతి పేదలకు పంచి పెడతామని వారు హెచ్చరించారు నందికొట్కూరు నియోజవర్గంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు గ్రామీణ ప్రాంతాల్లో పెత్తందారుల చేతుల్లో ఉన్నాయని నిరుపేదలైన భూమిలేని వారికి ప్రతి కుటుంబానికి 5 ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని



డిమాండ్ చేశారు అలాగే ఇండ్లు నిర్మించుకోవడానికి మూడు సెంట్లు స్థలము కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మోటా రాయుడు ఎం రమేష్ బాబు ప్రతాప్ వెంకట శివుడు ఏసేపు పాల్గొన్నారు.

# రమణీయం కోసిగయ్య రథోత్సవం

– స్వామివారిని దర్శించుకున్న నూతన వధూవరులు

– రథోత్సవంలో పాల్గొన్న నాయకులు



కన్నుల పండుగగా రథోత్సవం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన కోసిగయ్య స్వామి రథోత్సవం గురువారం కన్నుల పండుగగా రమణీయంగా జరిగింది. ఈ రథోత్సం దేవదాయశాఖ అధికారి దినేష్‌కుమార్, సుబ్బయ్యాచార్య ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు మురళీ కృష్ణంరాజ్ దొర, శ్రీనివాస్‌రాజ్‌దొర, సుందర్‌రాజ్‌దొర సమక్షంలో దొర్ల ఇంటినుండి కుంభాభిషేకం, కలశాలతో మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుండి స్వామివారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళారతి వంటి పూజలు నిర్వహించారు. అలాగే తేరుబజారు వీధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ రథోత్సవంలో నూతన వధూవరులు రథోత్సవాన్ని చూసి దర్శించుకుంటే అంతా మంచే జరుగుతుందని నమ్మకంతో వేలాదిగా కొత్తగా పెళ్ళిచేసుకున్న జంటలు రథోత్సవాన్ని దర్శించుకున్నారు. వారితోపాటు వైకాపా నాయకులు మురళీరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా సిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మంగమ్మ, నాడుగేని నాగరాజు, లవకుశ ఈరన్న, హాళగుంద కోసిగయ్య, జగదీష్‌స్వామి, గానిగ వీరాస్వామి, బుల్లి నరసింహులు, డాబా కుమార్ పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకున్న నాయకులు

# శేష వాహనంపై చెన్నకేశవుడు

**అవుకుమేజర్,న్యూస్:** అవుకులోని శ్రీ భూలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ స్వామి వారిని శేషవాహనంపై వేంచేపు చేసి అలంకరించి దేవాలయంలో పూజలు జరిపిన అనంతరం స్వామి వారిని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయందార్లుగా రైతు సంఘం వారు నిర్వహించారు.

# టూ టౌన్ పరిధిలో పోలీసు కవాతు



టూ టౌన్ పరిధిలో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల టూ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో సీఐ రాజారెడ్డి, తాలూకా సీఐ దస్తగిరి బాబులు, స్థానిక పోలీసు అధికారులు సిబ్బందితో కవాతు నిర్వహించారు. సంజీవనగర్, రోజాకుంట, శ్రీరాం నగర్ ప్రాంతాలలో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం సీఐలు మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పట్టణంలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా ఉండేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరు వివాదాలకు దూరంగా ఉండి శాంతియుతంగా మెలగాలన్నారు. ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా, డీజేలకు అనుమతి లేదన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమలలో ఎస్ఐలు నవీన్‌బాబు, ధనమ్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో తిరుపతి ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ దుర్గేష్ సుంరోత్ పూజలు నిర్వహించారు. గురువారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు జ్ఞాపికతో, శేష వస్త్రంతో సత్కరించారు. వీరివెంట ఇన్‌స్పెక్టర్ నీలకంఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నమాచారి జయంతి ఉత్సవాలు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలోని గాజులపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి సంకీర్తనలు పాడుతూ భజనలు చేశారు. కడప జిల్లా రాజంపేట మండలంలోని తాళ్లపాకలో జన్మించిన అన్నమయ్య బాల్య దశనుంచే పాటలు పాడుతూ తన పద కవితలను వెంకటేశ్వర స్వామికి అంకితం చేసిన గొప్ప వ్యక్తని వక్తలు కొనియాడారు. అన్నమాచార్య సంకీర్తనలపై ప్రజలకు వివరించారు. నేటి సమాజంలో సమాజ అభివృద్ధి కోసం పాటుపడే విధంగా తమ కలలను, పాటలను రాసిన గొప్ప వ్యక్తి అన్నమయ్య అన్నారు. వెంకట సుబ్బయ్య, జానపద భజన బృందం కళాకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వర్మీ కంపోస్టు ఎరువుల తయారిపై రైతులకు సూచన



**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది సమీపంలోని ఆచార్య ఎన్‌జీ రంగ వ్యవసాయ కళాశాలలో రైతులకు వర్మీ కంపోస్టు ఎరువుల తయారిపై శిక్షణా తరగతులు నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. రైతులకు క్షేత్రస్థాయిలో వానపాముల పెంపకం, ఎరువుల తయారీ విధానంపై అగ్రానమీ హెడ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ ఎరువుల వల్ల పంటలకు కలిగే లాభాలపై పంట రక్షణపై వివరించారు. ప్రతిఒక్క రైతు ఈ వర్మీ కంపోస్టును తయారు చేసుకోవాలని సూచించారు. ఎస్‌పి, ఎస్‌సి ఉప పథకం క్రింద విడుదలైన నిధుల ద్వారా ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికిషోర్, ఎస్‌సి, ఎస్‌టి సెల్ ఇంచార్జి డాక్టర్ వెంకటేష్ బాబు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఆటంకంగా మారిన ఆర్చి పనులు

**పాణ్యం,మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ప్రైవేటు వ్యక్తి అయినా (అనధికారి) సింగారపు వెంకటసుబ్బయ్య రైల్వే స్టేషన్ సమీపంలో గల పెద్దమ్మ టెంపుల్ లో పూజారిగా పనిచేస్తుంటాడు. బస్టాండ్ నుండి ఊర్లోకి వెళ్లే రహదారిని మొత్తం 60 అడుగుల పొడవు, 2 అడుగుల వెడల్పు గుంతలు తీసి ఒక వారం నుండి రాకపోకలు అంతరాయం కలిగించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమని ప్రజలు అంటున్నారు. ఈ పనులు పూర్తి కావడానికి ఇంకా ఎంత కాలం పడుతుందో తెలుసుకొని, అనుమతులు ఉన్నాయా లేవా కనుక్కొని అనుమతులు ఉంటే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, అనుమతులు లేకుంటే పనుల ఆపివేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



## అంజినేయ స్వామిని దర్శించుకున్న టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీ చిన్నకడుబూరాంజినేయ స్వామిని గురువారం మంత్రాలయం నియోజక వర్గం ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఎన్. రాఘవేంద్ర రెడ్డి ని స్థానిక గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన టిడిపి నాయకులు ఎంజి.నరసన్న మరికొంత మంది నాయకులతో కలసి స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లి అక్కడ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 29 న సాధారణ సర్వసభ్య సమావేశం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29 న బుధవారం నాడు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరగనుందని ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. గౌరవ ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచ్ లు, కోఆప్షన్ మెంబర్లు ఈ సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు కర్నూలు జట్టు ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్‌పోటీలకు కర్నూలు జిల్లా జట్టు ఎంపికైందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు తెలిపారు. గురువారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా జట్టును ఆయన అభినందించారు. 61కేటగిరి స్త్రీల విభాగంలో ధీరజ, రాధిక, 52కేటగిరిలో వెంకటలక్ష్మి, పుష్ప, సీనియర్స్ 88కేటగిరి స్త్రీల విభాగంలో నాగమణి, బాలుర సబ్‌జూనియర్స్‌లో 61కేటగిరి విభాగంలో ఇస్మాయిల్, రవి, యువరాజ్, లక్ష్మినరసింహ, మధు, తేజ, సీనియర్స్ విభాగంలో మహేష్‌రావు, మధుతేజ, మాస్టర్స్ విభాగంలో శంకర్ ఎంపికయ్యారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు పతకాలు సాధించి తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పవర్ లిఫ్టింగ్ కార్యదర్శి వేణుగోపాల్, ఉప కార్యదర్శి లోకేష్, రేష్మ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రశాంతమైన గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ జయచంద్ర హెచ్చరించారు. గురువారం కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని కలుగొట్ల గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేవనూరు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, కోవెలకుంట్ల ఎస్ఐ వరప్రసాద్, సీఐ ఆధ్వర్యంలో కలుగొట్ల గ్రామంలో కార్డు అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ట్రబుల్ మాంగర్స్ రౌడీ సస్పెక్టు సీట్లు ఉన్నవారిని అనుమానం ఉన్నవారి ఇండ్లు తనిఖీ చేయడం జరిగిందని సీఐ తెలిపారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలులేని 11 మోటార్ సైకిళ్ళను సీజ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సీఐ జయచంద్ర మాట్లాడుతూ ఎన్నికలు ముగిసినందున కౌంటింగ్ రోజు ప్రతి ఒక్కరూ గ్రామంలో ఉండాలని బయటికి ఎవరూ పోవద్దని 144 సెక్షన్ అమలులో ఉన్నందున ర్యాలీలు చేయడం, టపాసులు కాల్చడం నిషేదం విధించడం జరిగిందన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.



ప్రజలతో మాట్లాడుతున్న సీఐ జయచంద్రా

# క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు



బిసిజీ టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా డాక్టర్ వెంకటరమణ, రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు జిల్లా అడల్ట్ బిసిజీ వ్యాక్సినేషన్ నోడల్ అధికారి రామనాథరావు తెలియజేసారు. గురువారం ఆయన,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, బీసీజీ నోడల్ అధికారి డాక్టర్ రామనాథరావు చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం బిసిజీ టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 5 లక్షల మందికి బిసిజీ టీకా వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు పైబడిన వారికి జిల్లాలోని 516 సచివాలయాల పరధిలో ప్రతి గురువారం ఈ టీకా వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకా వలన ఎటువంటి దుష్పరిణామాలు ఉండవని,టీకా వేయించుకున్న వారి యోగ,క్షేమాలు పోన్ ద్వారా అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా లోని ప్రభుత్వ వైద్యశాలలలో మందుల కొరత లేదని,అలాగే ఎవరైన విషపు పురుగుల కాటుకు గురైతే అన్ని ప్రభుత్వ వైద్యశాలలలో సూది మందు అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రసన్నలక్ష్మి,జిల్లా మలేరియా నివారణ అధికారి వరప్రసాద్ రెడ్డి,మండల వైద్యాధికారి ఇమ్రాన్,సిహెచ్ఓ రమణమ్మ,హెల్త్ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ నాయక్,పార్మాసిస్ట్ రాజేష్,ఎంఎల్‌హెచ్‌పిలు,ఆరోగ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వేలమంది ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గొని విజయవంతం చేశారని, అయితే కొంతమంది ఉపాధ్యాయులు ఆరోగ్య కారణాలు, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా విధులకు హాజరుకాలేదని, అయితే వారిని విధుల నుంచి సస్పెండ్ చేయడం తగదని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం అన్నారు. సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గురువారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో శ్యామ్యూల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏటీపీఎఫ్ నాయకులు తిమ్మప్ప, శ్రీనివాసరెడ్డి, సురేష్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.




వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# విత్తనాల్లో నాణ్యత తగ్గకూడదు



విత్తనాలను పరిశీలిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు రాయితీ పద్ధతిన పంపిణీ చేసే వేరుసెనగ విత్తనాల్లో నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి వరలక్ష్మి ఆదేశించారు. ఏపీ సీడ్స్ ఆధ్వర్యంలో కల్లూరు ఎస్టేట్‌లోని శ్రీ చక్ర సీడ్స్, శ్రీకృష్ణ సీడ్స్, శివసాయి సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్లలో విత్తన శుద్ధి ప్రక్రియ చేస్తున్నారు. గురువారం ఈ సీడ్స్ ప్రాసెసింట్ యూనిట్స్‌ను కర్నూలు డివిజన్ ఏఈడీ షాలురెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు 15,218 క్వింటాళ్లు విత్తనాలను కేటాయించగా అందులో 13,929క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలు ఉన్నాయని, ఆ విత్తనాలను ఆయా ప్రాసెసింట్ యూనిట్లలో శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. విత్తనాల నాణ్యత ప్రమాణాలను సెల్లింగ్, మొలక శాతం వంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఒకవేళ విత్తనాల్లో నాణ్యత ప్రమాణాలు తక్కువగా ఉంటే ఆ విత్తనాలను పలుమార్లు శుద్ధి చేయాలని, లేని పక్షంలో ఆ విత్తనాలను నిలిపివేసి ఆయా విత్తన సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి, ఏఈవో హుసేన్‌పీరా, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఓటమి భయంతోనే టీడీపీ దాడులు

**– ఏపిలో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయం– ఎమ్మెల్యే**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు ఓటింగ్ రోజు నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో అల్లర్లను సృష్టిస్తూ, దాడులకు దిగుతున్నారని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మండి పడ్డారు. గత కొద్ది రోజులుగా ఎన్నికల హడావుడి ఉండడంతో నిత్యం ప్రజల మధ్య గడిపిన ఎన్నికలు కావడం, దీనికి తోడు ఎన్నికలు కోడ్ అమలులో ఉన్నందున ఇంటి వద్ద వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఓటింగ్ సరళి విధానం గురించి చర్చిస్తున్నారు. ఏపిలో మరోసారి వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని, కావున వైసీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఉండి అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించాలన్నారు. ఉదయం, సాయంత్రం మనవళ్లతో గేమ్ ఆడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపి మండల అధ్యక్షులు భీమారెడ్డి, నాయకులు బుధూరు లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మనవళ్లతో గేమ్ ఆడుతున్న ఎమ్మెల్యే

## వందశాతం రాయితీ ఇవ్వాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 100శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఫోటో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మీసాల రామస్వామి కోరారు. ఈ మేరకు గురువారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యా శాఖ అధికారి శ్యామ్యూల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం రావాల్సిన పథకాలు రావడం లేదని, కావునా వారి పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, శివయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం | 24 మే 2024

# కౌంటింగ్ బూత్ ఏర్పాట్లు పూర్తి చేయండి

– జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన



రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** మీడియా సెంటర్, కమ్యూనికేషన్ సెంటర్, మోడల్ వీవీ ప్యాట్ కౌంటింగ్ బూత్‌ఏర్పాట్లు పూర్తి చేఆయలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని కంటో కంట్రోల్ రూమ్‌లో స్ట్రాంగ్ రూమ్ లైవ్‌ఫీడ్‌ను పరిశీలించిన అనంతరం ఈవీఎం యంత్రాలను భద్రపరచిన లైఫ్ సైన్స్ బ్లాక్‌ను, కౌంటింగ్ హాల్‌ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. వివి ప్యాట్ కౌంటింగ్‌బూత్‌లలో కేవలం జరిగే ప్రక్రియ మాత్రమే లైవ్ ఫీడ్‌లో కనిపించే విధంగా సీసీ కెమెరాలు పెట్టాలని, ఎవరికి ఓటు పడిందనే విషయం మాత్రం కనపడకుండా చూసుకోవాలన్నారు. అభ్యర్వర్లకు ఇంజనీరింగ్, లైఫ్ సైన్స్, లైబ్రరీ బ్లాక్‌లలో ఒక గది ఏర్పాటు చేసి అందులో ఇంటర్నెట్ కనెక్షన్, ఫ్యాక్స్ కనెక్షన్ ఏర్పాట్లను కూడా త్వరితగతిన చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జేసీ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, డీఆర్‌వో మధుసూదన్‌రావు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ నాగరాజు, కుడా వైస్ చైర్మన్, వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి ప్రతాప్‌రెడ్డి, టిడ్కో ఎస్‌ఈ రాజశేఖర్ ఉన్నారు.

# అఖిలప్రియ అనుచరుడి హత్యాయత్నం కేసులో మరో ముగ్గురు అరెస్ట్..

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మాజీమంత్రి భూమా అఖిలప్రియ అనుచరుడు నిఖిల్ పై హత్యాయత్నం కేసులో గురువారం ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆళ్లగడ్డ డి.ఎస్.పి షేక్ షర్ఫుద్దీన్ తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి షేక్ షర్ఫుద్దీన్ విలేకరుల సమావేశంలో నిందితులను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిఖిల్ అత్యాయత్నం కేసులో నంద్యాలకు చెందిన షిండే చంద్రకుమార్, షేక్ మాలిక్ భాష, రుద్రవరం మండలం చిత్రేనిపల్లె గ్రామానికి చెందిన తప్పేట నరసింహులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే కేసులో మే 17వ తేదీన ఆళ్లగడ్డకు చెందిన నూలి అశోక్, నాగుల రవి లను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపించామన్నారు. ఈ కేసుకు సంబంధించి అట్లా వెంకట సుబ్బారెడ్డి, ఆటో డ్రైవర్ చంటి లు పరారీలో ఉన్నారని వారికోసం



విలేకర్ల సమావేశంలో నిందితులను చూపిస్తున్న డిఎస్పి బృందం

గాలిస్తున్నామని డిఎస్పి తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ రమేష్ బాబు, పట్టణ ఎస్ఐ షేక్ నగీన, హెడ్ కానిస్టేబుల్ కోటి లు పాల్గొన్నారు.

# ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలి

– మాబ్ ఆపరేషన్ డ్రిల్‌లో ఎస్పీ సూచన



మాబ్ ఆపరేషన్ డ్రిల్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్:** ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా ధీటుగా ఎదుర్కొనేలా తర్ఫీదు పొందాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి సూచించారు. గురువారం స్పెషల్ పార్టీ పోలీసులు నిర్వహించిన మాబ్ ఆపరేషన్ డ్రిల్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 4వతేదీన జరుగనున్న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా హింసాత్మక సంఘటనలు జరిగినపుడు, ఎవ రైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో జన సమూహాలను కంట్రోల్ చేసే విధంగా శిక్షణ పొందాలన్నారు. ముందుగా హెచ్చరికలు, అధికారుల అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగం, ఉద్రిక్త పరిస్థితుల్లో తాము రక్షించుకుంటూ లాఠీచార్జ్, ఫైర్ డిపార్టుమెంట్ వారితో వాటర్ కెనాన్, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ ఎలా చేయాలో తదితర అంశాలను స్పెషల్ పార్టీ పోలీసులు డెమో ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జేవీ సంతోష్, ఇన్‌స్పెక్టర్లు రవీంద్ర, వెంకటేశ్వరావు, ఏఆర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్‌ఎస్‌ఐ హర్షవర్ధన్ రెడ్డి, స్పెషల్ పార్టీ ఇంచార్జి రాజశేఖర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖలో 44మంది పై సస్పెన్షన్ వేటు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

ఎన్నికల విధులకు హాజరుకాని 40మంది ఉపాధ్యాయులతో పాటు నలుగురు ప్రధానోపాధ్యాయుల పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల విధులకు జిల్లా విద్యాశాఖలో హాజరు కాని 79మందికి షోకాజ్ నోటీసులు అందజేశారు. వారిలో 40మంది ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి, నలుగురు ప్రధానోపాధ్యాయులను కడప ఆర్‌జేడీ సస్పెన్షన్ చేశారు. అయితే 23మంది ఇచ్చిన సంజాయిషీలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పరిశీలన నిమిత్తం పంపించారు.

# చుక్కల దుప్పి పై వీధి కుక్కల దాడి

– చికిత్స చేసి అడవిలోకి వదిలిన అటవీ శాఖ అధికారులు



వీధి కుక్కల దాడిలో గాయపడిన చుక్కల దుప్పి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** చుక్కల దుప్పిపై వీధి కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ముష్టపల్లి గ్రామంలోకి ఓ చుక్కల దుప్పి దారి తప్పి గ్రామంలోకి ప్రవేశించింది. దుప్పిని చూసిన వీధి కుక్కలు వెంట పడి తీవ్రంగా గాయపరిచాయి. కుక్కల దాడి నుంచి దుప్పి తప్పించుకొనే ప్రయత్నంలో ఓ బాతురూమ్‌లో దూరి ప్రాణాలు కాపాడుకొనే యత్నం చేసింది. ఇది గమనించిన గ్రామస్తులు కుక్కల తరిమి దుప్పిని కుక్కల భారి నుంచి కాపాడారు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన దుప్పిని చూసి వెంటనే అటవీ శాఖ అధికారులు సమాచారం అందించారు. స్పందించిన అటవీ శాఖ అధికారులు హుటా హుటిన అక్కడి చేరుకొని దుప్పిని అక్కడ నుంచి తీసుకెళ్ళారు. ఈ విషయంపై అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా గాయపడిన దుప్పిన తీసుకెళ్ళి తగిన చికిత్స అందించిన అనంతరం సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలివేయడం జరిగిందని తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్‌లు సురక్షితంగా ఉన్నాయి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జిల్లాలోని ఎనిమిది నియోజవర్గాకలు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లు అన్ని జిల్లా ట్రెజరీలో భద్రంగా, సురక్షితంగా ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన గురువారం ఒక ప్రకటనలో తలిపారు. పోస్టల్ బ్యాలెట్‌లు భద్రపరచిన జిల్లా ట్రెజరీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అదే విధంగా సీసీ కెమెరాతోపాటు డబుల్ లాక్ సిస్టమ్ కూడా ఉందని, 24గంటలు ఆర్మ్డ్ గార్డ్ పర్యవేక్షణలో పోస్టల్ బ్యాలెట్లు భద్రంగా ఉన్నాయన్నారు. ఎవరైనా అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీల ప్రతినిధులు కానీ భద్రత అంశాన్ని పరిశీలించుకోవాలని అనుకుంటే ప్రతిరోజూ వచ్చి డిస్ట్రిక్ట్ ట్రెజరీలోని సీసీ కెమెరా ఫీడ్‌ను చూసుకోవచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు – జిల్లా కలెక్టర్



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికలు–2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా సిద్ధం చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన చాంబర్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై మీడియాకు వివరాలు వెల్లడించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్‌ను ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల్లోని ఈవీఎంలకు మూడంచెల భద్రత కల్పించామన్నారు. ఈనెల 27వ తేదీలోగా పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ వివరాలు అందజేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈమేరకు గురువారం కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు.

# కళ్యాణోత్సవాలు..హోమాలు..భజనలతో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

– వైశాఖ బుద్ధ పౌర్ణమి వేడుకలు



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో వైశాఖ మాస బుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని ఆలయాల్లో కళ్యాణోత్సవాలు, హోమాలు, భజనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గురువారం పట్టణంలోని కోట వీధిలో వెలసిన శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లకు ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, స్నపన తిరుమంజనంతో పాటు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ వేద పండితుల ఆచార్యత్వంలో భక్తులు వీక్షిస్తుండగా స్వామి అమ్మవార్ల కల్యాణం అత్యంత శోభాయామనంగా కొనసాగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీఅన్నమాచార్య జయంతి పురస్కరించుకుని



సంజీవనగర్ కోదండ రామాలయంలో వెలసిన శ్రీఅన్నమాచార్యుని మూలవిరాట్‌కు శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీభక్తాంజనేయస్వామి భజన మండలిచే కీర్తనలు, భజనలు ఏర్పాటు చేశారు. తెలుగుపేటలో వెలసిన శ్రీలక్ష్మి నృసింహ స్వామి ఆలయం ఆవరణంలో నిర్వాహకులు మధుసూధనరాయల్ ఆధ్వర్యంలో వేద



పండితులు ఆచార్యత్వంలో సుదర్శన హోమం చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

**అమ్మ స్పటిక లింగేశ్వరాలయంలో :** పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో వెలసిన అమ్మ స్పటిక లింగేశ్వరస్వామి ఆలయం ఆవరణంలో గురువారం వైశాఖ పౌర్ణమి పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు యోగానంద ఆధ్వర్యంలో లోకకల్యాణం కోసం హోమాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని హోమాలు చేశారు. యోగా నంద మాట్లాడుతూ గాయత్రి హోమాలు చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. హోమం చేయడం వల్ల సకల దేవతలు ఆశీర్వదిస్తార న్నారు. అలాగే హోమంలో వేసే ఆయుర్వేద మూలికలతో వచ్చే ధూమం అనారోగ్య సమస్యలను దూరం చేస్తుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వాసు, గాంధీ, రఘునాథరెడ్డి, తిమ్మయ్య, యోగా సభ్యులు పాల్గొన్నారు.

